మధ్యమావతి రాగము 22 - వ మేళకర్త జన్యము ఆదితాళము

ప. పాలించు కామాక్షి పావనీ పాపశమనీ ॥పాలించు

అ. చాలా బహువిధముగా నిన్ను
సదా వేడుకొన్న నాయందేల
ఈలాగు జేసేవు వెత హరియించి
వేవేగమే నన్ను ॥పాలించు

చ. స్వాంతంబులోన నిన్నే తలచేను జనులకెల్ల నేవేళ
సంతోషము లొసగేవని నీవు మనోరథఫలదాయిని
కాంతమగు పేరుపొందితివి కారుణ్యమూర్తివై జగము
కాపాడిన తల్లి కదా నేను నీదుబిడ్డను లాలించి ॥పాలించు

చ॥ ఈమూర్తి యింత తేజోమయమై
యిటువలె కీర్తి విస్ఫూర్తి యిట్లా నయగు
ఇమార్తి త్రిలోకముల జూచిన నైన గలదా
ఏమి తొలినోము నోచితినో
నీ పాదపద్మ దర్శనము
వేమారు లభించిన కృతార్థుడనైతి
నామనవి యాలించి ॥పాలించు

చ॥ రాజాధిరాజ రాజన్మకుట తటమణి రాజి భాజాల
నిజసన్నిధి దేవి సమస్త జనులకెల్ల వరదా
రాజముఖి శ్యామకృష్ణనుత
కాంచీపురీశ్వరీ వికచ
రాజీవదళాక్షి జగత్సాక్షి
ఓ ప్రసన్న పరాశక్తి ॥పాలించు

సర్వసాహిత్యము - కనకగిరిసదన లలిత నిజభజన సంతతము చేయని జనుడన్
వినుము నిఖిలభువన జనని యిపుడు మా దురితము దీర్చి వరాలిచ్చి ॥పా